01ATP16F_01ATP16F.qxd 16-02-2024 PM 11:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 17 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

నేను ఖూనీలు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటూ

- రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్
- పుట్టపర్తి సత్యసాయిబాబా చనిపోతే డబ్బు మూటలు సర్దుకున్న వ్యక్తి రఘువీరారెడ్డి
- రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు దృశ్యాలు , విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కీలక మంత్రిగా పని చేసి ప్రస్తుతం సిడబ్ల్యూసి సభ్యునిగా ఉన్న మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి పై వైసిపి నేత, రాష్ట్ర మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణ చేశారు. రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్ అని, పుట్టపర్తి సత్యసాయిబాబా చనిపోయినప్పుడు ఆయన పార్థివ దేహం తరలించక ముందే అప్పుడు మంత్రిగా ఉన్న రఘువీరారెడ్డి డబ్బు సంచులను తరలించారని మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చర్చిపోయిందని ఇటీవల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిచేసిన వ్యాఖ్యలపై శుక్రవారం ఉదయం అనంతపురంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫైర్‌అయ్యారు. కూనీలు చేసే వారు కూడా కాంగ్రెస్ గురించి మాట్లాడతారా అంటూ కౌంటర్‌ఇచ్చారు. మాజీమంత్రి రఘువీరారెడ్డి వ్యాఖ్యలపై మంత్రి మళ్లీ పైవిధంగా విరుచుకుపడడం విశేషం. ఈ నెల 18తేదిన రాప్తాడులో సిద్ధం సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏర్పాట్లను శుక్రవారం మధ్యాహ్నం పలువురు ఎమ్మెల్యేలు వైసీపీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా రాప్తాడులో ఈనెల 18న జరిగే సిద్ధం సభ ద్వారా సీఎం వైఎస్.జగన్ రాష్ట్ర ప్రజలకు సందేశాన్ని ఇస్తారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా ఇక్కడ సభ నిర్వహిస్తామన్నారు. ఇతర పార్టీలు కూడా సీఎం వైఎస్‌జగన్ సభపై దృష్టి పెట్టారు. ముందు జరిగిన రెండు సిద్ధం సభళకంటే ఇంకా గొప్పగా ఉంటుందని ఎన్నికల పోరాటానికి సంసిద్ధం అనెందుకే సిద్ధం సభ అని ఆయన వ్యాఖ్యానించారు. శాసనసభలు అందరూ పెద్దఎత్తున పార్టీక్యాడర్‌ను సభకు తీసుకురావాలని కోరారు. ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు అందరూ సభా ప్రాంగణానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. రఘువీరాపై నిప్పులు చెరిగిన పెద్దిరెడ్డి మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి లాంటి ముఠాలు కాంగ్రెస్‌లో చాలా ఉన్నాయన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ సిఎంగా ఉన్నప్పుడు మడుగులు ఒత్తి, ఆయన చనిపోయాక సిఎం వైఎస్.జగన్‌పై విరుచుకు పడ్డారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా ఉండి, కనీసం నా నియోజకవర్గంలో కూడా పర్యటించలేదన్నారు. అందుకే నా గురించి ఏమీ తెలుస్తుంది అని రఘువీరారెడ్డిపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీని నేను బ్రతికించా, కాంగ్రెస్‌ను చంపింది కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘువీరారెడ్డిలే అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి చంద్రబాబు ఒక్క చెప్పుకోదగ్గ పథకం ఏమైనా పెట్టారా..? 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు నేను ఇది చేశాను అని చెప్పుకునే దిక్కు చంద్రబాబుకు లేదు ఆయన చెప్పారు. ముందు చంద్రబాబును కుప్పంలో గెలవమని చెప్పండన్నారు. ఈసీకి నాపై ఫిర్యాదు చేయడం వల్ల నాకేం నష్టం లేదని చెప్పారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఇతర వైసీపీ జిల్లా నేతలు ఉన్నారు.

ఈ నెల 26తేదిన అనంతపురం నుంచి రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

- కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, షర్మిలతో ఎన్నికల ప్రచారం ప్రారంభం - సమావేశంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి వెల్లడి

రాయలసీమ స్థాయి కాంగ్రెస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి, హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలో శుక్రవారం రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల, పార్టీ నాయకులతో కాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై, ఈ నెల 26వ తేది అనంతపురంలో జరగబోయే సభను విజయవంతం గురించి ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. అనంతపురం శివారులోని ఒక కళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్ర నేతలు ఎన్.రఘువీరారెడ్డి, డాక్టర్ శైలజానాథ్, తులసిరెడ్డి, రాజు, జంగా గౌతం, శంకర్, దాదాగాంధీ, కెటి శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, కోటా సత్యం, సుధాకర్, వాసు తదితరులు పాల్గొన్నారు. రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. ఈ నెల 26న ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున పెద్ద కాంగ్రెస్ అభిమానులు సమీకరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తాం అన్నారు. 26వ తేదిన జరుగు సభాలో ఖర్గే, షర్మిల, మాణిక్యం ఠాగూర్‌లతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తాం అన్నారు. సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలను నేతలను కోరారు.

మంత్రి ముందే.. ముఖం చాటేసిన ఎమ్మెల్యే

- గుట్టు చప్పుడు కాకుండా ఎమ్మెల్యే ఇంటికి మంత్రి - కలిసి కట్టుగా పని చేయాలని సూచన
- బుజ్జగించినా వెనక్కి తగ్గని ఎమ్మెల్యే - మంత్రి విజ్ఞప్తిని పట్టించుకోని ఎమ్మెల్యే వర్గీయులు

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కదిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డిని కాదని వైకాపా అధిష్టానం నియోజకవర్గ సమన్వయ కర్తగా మగ్బుల్‌ను నియమించింది. జీర్ణించుకోలేని ఎమ్మెల్యే వర్గీయులు పార్టీకార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను ఏ మాత్రం పట్టించుకోకుండా అధజష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. అందులో భాగంగా ప్రజాప్రతినిధులు సైతం వారి పదవులకు రాజీనామాచేసినప్పటికీ వైసీపీ అధిష్టానం లెక్క చేయలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేకే మరోసారి అవకాశం కల్పించాలని నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేసినా ఫలితం లేదు. దీంతో అధిష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల ఎమ్మెల్యే మౌనంగా ఉన్నారు. అయితే ప్రభుత్వ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నారు. సమావేశాలు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గురించి పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ప్రజల ఆశీస్సులు మరోసారి జగన్‌పై ఉండాలని తెలుపుతున్నారు. ఇలా ఉండగా మంత్రి పెద్దిరెడ్డి కారణంగానే సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ రాలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పార్టీ కార్యక్రమాలతోపాటు, ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ విదేయంగా ఉన్న సిద్దారెడ్డికి ఎందుకు టికెట్టు కేటాయించలేదని ఆయన వర్గీయులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తిని అధిష్టానం లెక్క చేయలేదు. అయితే నియోజకవర్గంలో అసమ్మతి నాయకులను ఏకతాటిపై తెచ్చేందుకు మంత్రి పెద్దిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అందులో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి అధిష్టానం ఆదేశాల మేరకు గత కొన్ని రోజుల క్రితం నియోజకవర్గంలో పర్యటించి వైకాపా నాయకులు ఇస్మాయిల్, బత్తల హరి ప్రసాద్, సాదర్ అలీఖాన్, వెంకటరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డిలను విడివిడిగా కలిసి పార్టీ ప్రకటించిన మగ్బుల్ అహ్మద్ గెలుపుకు పాటుపడాలని అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అప్పట్లో ఎమ్మెల్యేను కలిసేందుకు మంత్రి ప్రయత్నాలు చేసినప్పటికీ బెడిసి కొట్టాయి. మంత్రి వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇతర ప్రాంతాలకు వెళ్లారు. మరోసారి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన మంత్రికి అదే అనుభవం ఎదురైంది. అంతటితో ఆగని అధిష్టానం వైకాపా పెద్దలను ఎమ్మెల్యే వద్దకు పంపినా వారి విజ్ఞప్తిని సిద్దారెడ్డిని సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ నెల 18న రాప్తాడులో నిర్వహించే సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించడానికి శుక్రవారం కదిరి మార్గాన వెల్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎస్కార్ట్ హడావుడి లేకుండా గుట్టు చప్పుడు క ఆకుండా ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఎమ్మెల్యేతో మాట్లాడటానికి ప్రయత్నాలు చేసినప్పటికీ సిద్దారెడ్డి మాత్రం మౌనంగా ఉన్నట్లు తెలుసోత ంది. పార్టీ అభ్యర్థి గెలుపుకు దోహద పడాలని కలిసి కట్టుగా పని చేయాలని మంత్రి తెలిపినప్పటికీ మంత్రి ముందే ఎమ్మెల్యే ముఖం చాటేశారన్న సమాచారం వినిపిస్తోంది. కాసేపు వ ఇవిధ అంశాలపై మంత్రి మాట్లాడినా ఎమ్మెల్యే పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో మంత్రి వెంట ఇన్‌చార్జ్ మ గ్బుల్, నాయకులు, వెళ్లారు. మంత్రితోపాటు వారందరూ బుజ్జగించినట్లు తెలుస్తోంది. సిద్దారెడ్డి స్పష్టమైన హామీలు ఇవ్వకపోవడంతో అక్కడి నుంచి వారు వెనుతిరిగారు.

మంత్రి విజ్ఞప్తిని పట్టించుకోని ఎమ్మెల్యే వర్గీయులు : అధిష్టానం ప్రకటించిన సమన్వయ కర్త మగ్బుల్ గెలుపుకు కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తిని ఎమ్మెల్యే వర్గీయులు ఏ మాత్రం పట్టించుకోలేదన్న సమాచారం నియోజకవర్గ వ్యాప్తగా విస్తృతంగా వినిపిస్తోంది. కష్ట కాలంలో పార్టీకి అండగా నిలబడిన వారిని కాదని ఇతరులకు అవకాశం కల్పించడం ఏమిటని పార్టీ నాయకులు ఇప్పటికే బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా అధిష్టానం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ పోస్టులు పెడుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అసమ్మతి రాగం చల్లబడక పోవడంతో వైకాపాలో రోజురోజుకు టెన్షన్ వాతావరణం నెలకొంది. మంత్రి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే.

రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలి

-జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి ఆకస్మికంగా మృతిచెందడంపై వ్యవసాయ సలహా మండలి సభ్యులు సంతాప ం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి జొన్న, కంది పంటలను కొనుగోలు చేయాలన్నారు. ఎంత పంటసేకరించాలనే వివరాలు ఆర్‌వికెలో ప్రదర్శించాలన్నారు. ఈ విషయమై మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, సంబంధిత శాఖ మధ్య సమన్వయం వుండాలన్నారు. బిల్లులు ఎలాంటి పెండింగ్ వుంచరాదన్నారు. రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జ్ ఖచ్చితంగా చెప్పాలన్నారు. జిల్లాలో జగనన్న పాలవెల్లువ అమలు కోసం కష్టపడి పనిచేసిన పశుసంవర్ధకశాఖ జెడి, ఇతర శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లాలో నార్పల, బుక్కరాయసముద్రం, యల్లనూరు, తదితర మండలాల్లో పాల సేకరణ ఈ నెల 21పతేదీన నుండి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ విషయమై వ్యవసాయ సలహా మండలి సభ్యులు రైతులకు విస్తృతంగా తెలియచేయాలన్నారు. పాడి రైతులకు డిసిసిబి నుండి రుణాలుకూడా అందిస్తున్నామని ప్రభుత్వం అన్ని విధాల సహకారాలు అందిస్తోందన్నారు. వ్యవసాయశాఖ జెడిఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు వుండడం వల్ల బోరు బావుల కింద అధిక నీటితో సాగు చేసే పంటలు వరి, మొక్కజొన్న, తదితర పంటలు సాగుచేయకుండా రైతుల్లో అవగాహన కల్పించాలని కోరారు. రైతుభరోసాకేంద్రాలద్వారా నాణ్యమైన పురుగుమందులు, నీటిలోకరిగే ఎరువులు, సూక్ష్మ దాతువులను సరఫరాచేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఆలుమూరు సుబ్బారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, పెద్దిరెడ్డి, వన్నూరమ్మ మాట్లాడుతూ జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి మృతి చాలా బాధాకరమన్నారు. ఆయన మృతి రైతాంగానికి తీరనిలోటన్నారు. అవసరమైన విధంగా వేరుశనగను ప్రొక్యూర్ చేసి ఖరీఫ్‌లో రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుభరోసా కేంద్రాల్లో ఎరువులబిల్లులు పెండింగ్ వుంచకుండా చూడాలన్నారు. ఏపి సీడ్స్ నుండి వేరుశనగ, ఇతర విత్తనాలు కొనుగోలు చేసి ఇచ్చేలా చూడాలన్నారు. కనేకల్, బొమ్మనహాల్ మండలాల్లో హెచ్ఎల్‌సి బ్రిడ్జిలు పడిపోయాయని, వాటి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలన్నారు. సిరి కల్చర్ కింద ఇన్సెంటివ్స్ రైతులకు అందించాలన్నారు. అరటి పండిస్తున్న ప్రాంతాల్లో రైతు భరోసా కేంద్రాలు వున్న చోట పాలీహౌస్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, ఉద్యానశాఖ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, సివిల్ సప్లై డిఎం రవీంద్ర, జిల్లా సిరికల్చర్ అధికారి ఆంజనేయులు, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎడి వివేకానందస్వామి, మార్క్‌ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రోగ్రెసివ్ రైతులు సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, ఏపి సీడ్స్ డిఎం సుబ్బయ్య, మార్కెటింగ్ ఎడి చౌదరి, ఎడిఎలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడులో ఈ నెల 18వ తేది రాయలసీమ జిల్లాల స్థాయి సిద్ధం సభ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం పరిశీలిస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎం టూర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలసీల రఘురామ్, జిల్లా ఎమ్మెల్యేలు, వైసీపీ నాయకులు పాల్గొన్న దృశ్యాలు

అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు పూర్తి చేశాం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లావ్యాప్తంగా రానున్న సార్వత్రికఎన్నికలను పురస్కరించుకొని అన్నిపోలింగ్‌కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించామని శ్రీసత్యసాయి జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబు వివరించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మనా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో సార్వత్రిక ఎన్నికలు-2024కు సంసిద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికబద్ధంగాపూర్తిచేశామని, జిల్లాఓ అన్ని నియోజకవర్గాల వారీగా ఎపిక్‌కార్డులను జనరేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మొత్తం 1561 పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, వీల్ ఛైర్స్, విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, వెబ్ కాస్టింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్ సౌకర్యాలు వంటి మౌళిక వసతుల కల్పనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు వెహికల్ ట్రాన్స్‌పోర్టు కనెక్టివిటిని పరిశీలించడం జరిగిందని, ఎన్నికలవిధులు నిర్వహించే అధికారులకు శిక్షణ కార్యక్రమాలను ఈ నెలలో పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ ఫోర్స్, వీడియో గ్రఫి, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని ఫారమ్ 6, 7, 8 పెండెన్సీలపై గ్రీవెన్స్‌ల పరిష్కారాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని విసి హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్‌లోపాల్గొన్నవారిలో జిల్లాకలెక్టర్‌తోపాటు జిల్లాఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ కొండయ్య తదితరులు ఉన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి....మెట్టు

రాయదుర్గం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

ఈ నెల 18న అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో నిర్వహించనున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం మెట్టు నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించి ఈ విషయం వెల్లడించారు. ఈ సిద్ధం సభకు రాయలసీమ వ్యాప్తంగా 48నియోజకవర్గాల నుండి ప్రజలను తరలిస్తున్నట్లు, దేశంలోనే ఇంత పెద్ద సభ జరగడం ఇదే మొదటిసారి అన్నారు. కనవిని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్న ఈ సభకు రాయదుర్గం నియోజకవర్గం నుండి 200బస్సుల్లో 10వేల మందిదాక వెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సిద్ధం సభకు వచ్చే ప్రజలకు బస్సుల్లో అన్నిసౌకర్యాలు ఏర్పాటుచేస్తామని, బోజనం, తాగునీరు, ఆయా బస్సుల్లోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్లు కాంతారెడ్డి, మల్లికార్జున, వన్నూరుస్వామి, నాయకులు రాళ్ల తిమ్మారెడ్డి, అరుణ్‌కుమార్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి పాల్గొన్నారు.

టీవిముక్త్ కార్యక్రంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రాజేష్‌కుమార్

బ్రహ్మసముద్రం పిబ్రవరి 16 ప్రభాతవార్త,

టీవిముక్త్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని భైరసముద్రం,వేపులపర్తి, బొమ్మగానిపల్లి గ్రామంలో టీవి పరిక్షలు నిర్వహించినట్టు డాక్టర్ రాజేష్‌కుమార్ తెలిపారు కేంద్రప్రభుత్వం కార్యక్రమం టీవిముక్త్ కార్యక్రమంలో బాగంగా భైరసముద్రంలో 1,బొమ్మగానిపల్లిలో 2,వేపులపర్తిలో 2 టీవి పేసెంట్‌లను గుర్తించి ఈ మూడు గ్రామాలలో ప్రజలకు టీవి పరిక్షలు నిర్వహించి మూడు గ్రామాలను టీవిఫ్రీ గ్రామాలుగా సెంట్రల్‌కు నివేదిక అందించినట్టు తెలిపారు.

రాప్తాడు సిద్ధం కార్యక్రమంను విజయవంతం చేయండి

బ్రహ్మసముద్రం పిబ్రవరి 16 ప్రభాతవార్త,

సమావేశంలో మాట్లాడుతున్న సోమనాథరెడ్డి

రాప్తాడులో మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అదివారం సిద్ధం సభకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని మండల పరిశీలకుడు శెట్టూరు సోమనాథరెడ్డి అన్నారు.రాప్తాడు సభకు గ్రామాలలో ప్రజలను కార్యకర్తలను నాయకులు తరలించే కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించిన కార్యక్రమంకు మండంలోని నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు అదివారం జరిగే సభకు ప్రత్యేక బస్సులలో ప్రజలను తరలించే కార్యక్రమంను నాయకులు దగ్గరుండి విజయవంతం చేయాలని సూచించారు.

సుంకులమ్మ దేవి మహోత్సవంలో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి...

కణేకల్లు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

అమ్మవారి రథోత్సవాన్ని లాగుతున్న భక్తులు...

మండల పరిధిలోని మాల్యం గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీ సుంకులమ్మ దేవి వారి 12వ రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి రథోత్సవంలో పాల్గొన్నారు. నాయకులు, అభిమానులు యువనేత విశ్వనాథ్‌రెడ్డికి శాలువా కపల్సి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు టౌన్ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, పిఏసియస్ అధ్యక్షులు తిమ్మప్పచౌదరి, ఆదిసదుర్గరు చంద్రశేఖర్‌రెడ్డి, మార్రేగౌడ, కరిబసిగౌడ, రహంతుల్లా, హిమాంవలీ, శశి, విజయ్, హనుమంతరావు, గోపులాపురం సర్పంచ్ ప్రకాష్‌చౌదరి, ఉడేగోళం వేమన్న, గోపాల్, సదత్, లోకేష్‌రెడ్డి, రామకృష్ణ, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు బాషకు వన్నెతెచ్చిన శ్రీకృష్ణదేవరాయులు...

బలిజ సంఘం మాజీ జిల్లా సభ్యులు బొట్టు ప్రసాద్.

కణేకల్లు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

శ్రీకృష్ణ దేవాలయ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

దేశ బాషల యందు తెలుగు బాషకి వన్నె తెచ్చిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయులు అని బలిజ సంఘం జిల్లా మాజీ సభ్యులు బొట్టు ప్రసాద్ అన్నారు. కణేకల్లు శ్రీకృష్ణదేవ రాయల బలిజ సంక్షేమ సంఘం నందు శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొట్టు ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలంలో పంటల పుష్కలంగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండే వారన్నారు. రత్నాలు రాసులుగా పోసి రతనాల సీమగా పేరుపొందిన రాయలసీమను ఏలిన మహానుభావుడు శ్రీకృష్ణదేవరాయులు అని కొనియాడారు. ఈ భారతావని లోనే ఎన్నో సుప్రసిద్ధమైన ప్రసిద్ధిగాంచిన దేవాయాలు నిర్మించి తెలుగు సంస్కృతి సంప్రదాయాలను నేటి తరాలకు మధుర జ్ఞాపకాలుగా మిగిలాయన్నారు. ఆ కృష్ణదేవరాయలు చూపిన బాటలోనే కణేకల్లు బలిజ సంఘం సభ్యులైన మేమంతా నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కేకట్‌కటిచేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు సద్దల పెద్ద తిప్పేస్వామి, గుడిగుండ్ల గంగాధర, సద్దుల రాజన్న, గాజులపల్లి ప్రసాద్, టైలర్ చిక్కన్న, దత్తా తిప్పేస్వామి, దత్త ఆంజినేయులు, గోవిందు, కళాంజలి మురళి, లోకేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి...

రాయదుర్గం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

పట్టణంలోని బలిజ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం బలిజ కళ్యాణమంటపంలో బలిజ కుటుంబ సభ్యులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ బలిజ సోదరులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, కళ్యాణమండపం త్వరాగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు టి.రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శి కోదండ సత్యనారాయణ, ముఖ్యఅతిథిగా గురుకుల పాఠశాల ఆర్టీడి ప్రిన్సిపాల్ గిరిధర్‌రాయల్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, కౌన్సిలర్ బండి అజయ్, అలివేలు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గాజుల వెంకటేశులు, సంపత్‌కుమారీ, ఎద్దుల పవన్‌కుమార్, నర్రా మధుసూదన్, పసుపులేటి విజయ్‌కుమార్, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మోడి ప్రభుత్వ రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారత్ బంద్...

ప్రజా సంఘాలు, సిఐటియు, రైతఉ సంఘం, సీపీఐ

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

తహసీల్దార్ కార్యాలయంకు తాళం వేస్తున్న సిఐటియు నాయకులు

కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగించిందని, వ్యవసాయ, పరిశ్రమలు, గనులు, విద్యుత్, ఆటవి సంపదలను, రవాణా బ్యాంకులు, ఎల్ఐసి తదితర సంస్థలన్నిటిని ఆదాని, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లుగా తెచ్చిందని దీనికి నిరనగా డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను బంద్ చేయించడం జరిగిందని ప్రజా సంఘాలు, సిఐటియు, రైతఉ సంఘం, సీపీఐ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో భారత్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దుచేసిన మరొక రూపంలో వాటిని అమలు పరచ చూస్తుందన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు పార్లమెంట్ ముందు పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యవసర వస్తువులన్నింటిపైన జిఎస్టీ పేరుతో పన్నులు పెంచిందన్నారు. గత పదేళ్లలో బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల అదాని అంబానీల ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఒక 1,50,000మంది బలవన్మరణం పొందారన్నారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం మన రాష్ట్రానికి మరింత నరదోహం చేసిందని, ప్రత్యేక హోదను నిరాకరించిందని, వెనుకబడిన రాయలసీమకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయడం లేదన్నారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్వాసితుల నష్టపరిహారం, పునరావాసం తనకు సబంధం లేదనందనిందని, రైల్వేజోన్ ఎగనామం పెట్టిందన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వకపోగా తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు లోకేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున, సిపిఐ మల్లికేతి హనుమంతు, హెచ్.సోమలాపురం గంగాధర, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళిత గర్జనకు తరలిన మండల దళితులు..

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

దళిత గర్జనకు తరలుతున్న తమ్ముళ్లు, జనసైనికులు

రాయదుర్గం పట్టణంలో జరిగిన దళిత గర్జనకు తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. శుక్రవారండి.హీరేహాళ్ మండలం నుండి మండల కన్వీనర్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన దళితులు దళిత గర్జనలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజు, మండల బూత్ కమిటి కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు మొండి మల్లికార్జున, గంగాధర, మాజీ మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్ రామాంజినేయులు, నాయకులు శ్రీరాములు, మల్లికార్జున గౌడ్, మల్లికార్జునరెడ్డి, జనసేన నాయకులు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండల పరిధిలోని డి.హీరేహాళ్, ఓబుళాపురం, పులకుర్తి, మల్లికేతి, సోమలాపురం, కాదులూరు, దొడఘట్ట, గొడిశెలపల్లి, మురడి, కల్యం తదితర గ్రామాల నుండి దళితులు, దళిత నాయకులు దళిత గర్జనకు తరలి వెళ్లి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు.

మృతుని కుటుంబానికి ఉమా ఆర్థిక సాయం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు దేవిరమ్మ కాలనీకు చెందిన తేదేపా కార్యకర్త దాసరి రాజు నిన్నటి రోజున రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయం తెలుసుకొని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి చంద్రన్న స్ఫూర్తితో ఉమ ఆర్థిక సాయంగా 5వేలు అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగు దేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేసిన కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడి రైతులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి - సిపిఎం

చిలమత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

సిపిఎం ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా మండల కేంద్రంలో శుక్రవారం గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను బంద్ చేయించి బస్టాండ్‌లో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి రైతులకు ఎంఎస్‌పి ధర, గిట్టుబాటు ధర రైతు రుణమాఫీ, ఢిల్లీలో మృతి చెందిన రైతులకు 10 లక్షల నష్టపరిహారం, ఉద్యోగం ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. గత నాలుగు రోజులుగా ఢిల్లీలోకి రైతులను ప్రవేశించకుండా ముళ్ల కంచెలు, భారికేడ్లను వేసి హింసాత్మకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇందుకు నిరసనగా దేశవ్యాప్త బంద్ ప్రకటించారన్నారు. ఇప్పటికైనా నరేంద్రమోడి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, లక్ష్మినారాయణ, రామచంద్ర, సుధాకర్, మంజునాథ్, సదాశివారెడ్డి, చందు, ఆటో యూనియన్ నాయకులు రహంతుల్లా, మురళి, రామాంజినేయులు, రజియాభాను, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో సిపిఐ నిరసన

లేపాక్షి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో సిపిఐ మండల కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి శివప్ప మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫారస్ మేరకు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టబద్ధత చేయాలన్నారు. రైతుల రుణాలను మాఫీ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలన్నారు. ఉపాధి హామికి కేంద్ర బడ్జెట్‌లో 2 లక్షల కోట్లను కేటాయించడంతో పాటు 200 రోజుల పనిదినాలు పెంచాలన్నారు. ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలన్నారు. సాగులో వున్న కౌలు రైతులకు బీమా సౌకర్యం వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, గౌతమ్‌కుమార్, మంజు, గోవిందు, గంగన్న, మంజు, మారయ్య, బాలు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన శ్రీపరిపూర్ణానందస్వామి

లేపాక్షి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తున్న శ్రీపరిపూర్ణానందస్వామి

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి, దుర్గా, పావనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయాన్ని కాకినాడ శ్రీపీఠం వేంధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లత మండపం, నాట్య మండపంలోని శిల్పాలు, తైలవర్ణ చిత్రాలు చరిత్రను వారికి వివరించారు. అదేవిధంగా నాట్య మండపంలోని వేలాడే స్తంభం చరిత్రను ఆయనకు తెలియచేశారు. అనంతరం వీరభద్రస్వామికి, దుర్గాదేవికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అతిథి మర్యాదలతో ఆయనను సత్కరించారు.

నేటి నుండి కోడి శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

లేపాక్షి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని సిరివారం గ్రామంలో వెలసిన కోడి శ్రీరంగనాథస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుండి ప్రారంభమవుతాయని ఆలయ సేవా ట్రస్ట్ అధ్యక్షులు రామచంద్రరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం కలశస్థాపన, అభిషేకాలు, పూజ హోమాలు నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు మహా మంగళహారతి, ప్రసాద వినియోగం వుంటుందన్నారు. సిరవారం గ్రామ మహిళలు దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీవారి కళ్యాణోత్సవం, రాత్రి ప్రాకారోత్సవం, మహామంగళహారతి, కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 18న ఆదివారం ఉదయం అభిషేకాలు, శ్రీవారి బ్రహ్మ రథోత్సవానికి శాస్త్రోక్తంగా హోమాలు రథోత్సవం ప్రారంభం జరుగుతుందన్నారు. సాయంత్రం రథోత్సవాన్ని ఆలయం వరకు వెనక్కు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. 19న సోమవారం ఉదయం అభిషేకాలు, పూజలు, శ్రీసత్యనారాయణస్వామి పూజలు, మధ్యాహ్నం మంగళహారతి, ప్రసాత వితరణ వుంటుందన్నారు. రాత్రి ముత్యాల పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వార్షికోత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

బెలుగుప్ప, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండల కన్వీనర్

మండల కేంద్రంలో వైకాపా కార్యాలయంలో మండల కన్వీనర్ చిన్నమచ్చన్న ముఖ్యమంత్రి సిద్ధం సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలానికి 40 బస్సులు ఉన్నాయని గ్రామాల్లో ఉండే వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గ్రామాల్లో ఉండే ప్రజలు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి త్రిలోకనాథ్, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప, మండల ఆగ్రో చైర్మన్ శ్రీనివాసులు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

బెలుగుప్ప, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

శ్రీకృష్ణ దేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

మండలకేంద్రంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతి 553 వేడుకలను బలిజ సోదరి సోదరులు వినాయకుడి గుడి ఆవరణంలో శ్రీకృష్ణ దేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఈ సందర్భంగా బలిజ సోదరుల అధ్యక్షులు ఎర్రిస్వామి మాట్లాడుతూ.. ఆనాడు శ్రీకృష్ణ దేవరాయలు ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలన చేయడం వల్ల ఆయన పరిపాలనలో వ్యాపారులు వజ్రవైడ్యూర్యాలు రాసులు పోసి అమ్మేవారని, పెద్దపెద్ద దేవాలయాలు నిర్మించారని, చెరువులు తవ్వించారని, ఆ శ్రీకృష్ణ దేవరాయలు బలిజలకు పరిపాలన విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, గోవింద, రామాంజినేయులు, ఎరిస్వామి, రాజశేఖర్, శంకర్, అధిక సంఖ్యలో వందలాది మంది పాల్గొన్నారు.

దాడితోటలో భవిష్యత్తుకు గ్యారెంటీ

తాడిమర్రి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న దేశం నాయకులు

భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమంలో బ.గ్గంగా శుక్రవారం దాడితోట గ్రామంలో ఇంటింటా దేశం నాయకులు ప్రచారం నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ కూచి రాము ఆధ్వర్యంలో రఘురామ్ చౌదరి, ఆదినారాయణ, శివంపల్లి హరినాథ్, రవీంద్రారెడ్డి, మద్దెల చెరువు చలపతి, జానకిరాము, ముసుగు శ్రీనివాసులు, గణేష్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ అధిష్టానం నిర్ణయించిన ఆరు ఉచిత పథకాలతో ప్రజల భవిష్యత్తు బంగారం అవుతుందని వారు వివరించారు. ఈ సందర్భంగా ప్రచార వాహనంతోపాటు పలువురు నాయకులు పాల్గొని గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు రఘురామ్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూచి రాము, కూచి హరి, పెన్నిదరి సర్పంచు రాము, వెంగముని, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

రూ.32 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

మున్సిపల్‌పరిధిలో వివిధ అభివృద్ధిపనులకు వైసిపిహిందూపురం ఎమ్మెల్యేఅభ్యర్థి కురుబదీపిక భూమిపూజచేసి లాంచనంగాపనులు ప్రారంభించారు. నింకంపల్లిలో 12లక్షలతో డ్రైనేజినిర్మాణం, ముక్కిడిపేటలో 20 రోడ్డు డ్రైనేజిఏర్పాటుపనులను ప్రారంభించారు. ఈకార్య క్రమంలో మున్సిపల్‌చైర్ పర్సన్ ఇంద్రజ,వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు సిద్ధం

-225 బస్సులు ఏర్పాటు

హిందూపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ప్రసంగిస్తున్న వేణురెడ్డి


మన్సూర్‌ఖాన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 18వతేదీన రాప్తాడులో జరగనున్న సిద్ధం సభకు హాజరయ్యేందుకు హిందూపురం నియోజకవర్గం నుండి 225 బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ ముఖ్యనేత గుడ్డంపల్లి వేణురెడ్డి వెల్లడించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం పట్టణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి వార్డుకు కేటాయించిన బస్సు వివరాలను తెలిపారు. సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులకు ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. సిద్ధం సభల ముగింపు సభ జరగనున్నందున ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలోనే అత్యంత భారీ సభగా నిలిచిపోనుందని పేర్కొన్నారు. అనంతరం సిద్ధ పోస్టర్లను ఆవిష్కరించారు. సిఎం జగన్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. పార్టీ పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్‌గా టి.మన్సూర్‌ఖాన్‌ను ఈ సందర్భంగా నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గని, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబీవుల్లా, పట్టణ కన్వీనర్ టి.మన్సూర్‌ఖాన్, జనార్ధన్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాలకు రూ.1.30 లక్షల విరాళం

హిందూపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త


దాతలను సత్కరిస్తున్న గ్రామస్తులు

మండలంలోని కొటిపి గ్రామంలో వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి హనుమంతరెడ్డి ఆలయాల అభివృద్ధికి 1.30 లక్షలను విరాళంగా అందచేశారు. గ్రామంలో శ్రీసత్యమ్మ ఆలయం పునర్‌నిర్మాణంలో భాగంగా అమ్మవారి విగ్రహానికి 50 వేల రూపాయలు, రామాలయంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు అడ్వాన్స్‌గా 80 వేల రూపాయలను తన అన్న కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు దాతలను సత్కరించారు.

24న శ్రీపేటా వేంకటరమణస్వామి బ్రహ్మరథోత్సవం -23న శ్రీవారి కళ్యాణం

ప్రత్యేక అలంకరణలో శ్రీవారు,రథాన్ని బయటకు తీసుకొచ్చిన దృశ్యం

హిందూపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

హిందూపురం పరిసర ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన శ్రీపేటా వేంకటరమణ స్వామి ఆలయం బ్రహ్మరథోత్సవం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ట్రస్ట్ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ నేతృత్వంలో శుక్రవారం రథసప్తమి సందర్భంగా తేరును బయటకు తీసుకొచ్చి అలంకరణ చేసేందుకు మెయిన్‌బజార్‌లో సిద్ధంగా వుంచారు. 23న శ్రీవారి కళ్యాణోత్సవం, 24న బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నారు.

ఘనంగా ఆంధ్ర భోజుడు జయంతి

హిందూపురం టౌన్, ఫిబ్రవ

అనంతపురం డీఆర్‌గా భార్గవ్ బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న డీఆర్ జి.భర్గవ్

నూతన డీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అనంతపురం రూరల్ ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ టి.జి.రెడ్డి, ఇన్‌చార్జ్ డీఆర్ బాబు, అర్బన్ ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ మహ్మద్ ఇస్మాయిల్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అనంతపురం జిల్లా రిజిస్ట్రార్‌గా జి.భార్గవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డీఆర్ ఇ.నాగభూషణం పలు కారణాల వలన ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పుడు శ్రీ సత్యసాయి జిల్లా డీఆర్‌కు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత కొన్ని రోజులు కడప జిల్లా డీఆర్ బాబుకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగిం చారు. తాజాగా 2022లో గ్రూప్-1 ఆఫీసర్‌గా ఎంపికైన కడప జిల్లాకు చెందిన భార్గవ్‌ను అనంతపురం డీఆర్‌గా నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నూతన డీఆర్ శిక్షణలో భాగంగా ఐజీ ఆఫీసులో, ఆ తర్వాత చిత్తూరు జిల్లా వాయలపాడు గ్రేడ్-2 సబ్ రిజిస్ట్రార్‌గా, ఆ తర్వాత అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో గ్రేడ్-1 సబ్ రిజిస్ట్రార్‌గా ఏడాది పాటు శిక్షణ పొందారు. ఆయన శిక్షణ కాలం పూర్తి కావడంతో ఆయన్ను అనంతపురం డీఆర్‌గా ప్రభుత్వం నియామించడంతో ఆయన జిల్లా కలెక్టర్, జెసి, డిఐజిలను వేర్వేరుగా మర్యా దపూర్వ కంగా కలిశారు. నూతన డీఆర్‌కు ఇన్‌చార్జ్ డీఆర్, పలువురు సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బంది, పలువురు డాక్యుమెంట్ రైట ర్లు వేర్వేరుగా కలిసి పుష్ప గుచ్చంలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన డీఆర్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ప్రభుత్వం తనకు అప్పగించిన డీఆర్ బాధ్యతలను అందరి సహకారంతో బాగా నిర్వర్తిస్తానని, ఉన్నతా ధికా రుల ఆదేశాలు, సూచనలు పాటిస్తూ అందర్ని కలుపుకొని ముందు కెళ్తానని, బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకువస్తామన్నారు.

ఉపవాస వ్రతాన్ని ఆచరిస్తే పాపాలు తొలగిపోయి సంతోషాలు లభిస్తాయి

- పామిడిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

పామిడి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మాఘమాసం శుక్లపక్షంలో వచ్చే సప్తమి తిథిని రథసప్తమి (అచల సప్తమి) అంటారని ఈపవిత్రమైన రోజున సూర్య దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు ఉపవాస వ్రతాన్ని ఆచరిస్తారని తద్వార సకల పాపాలు తొలగిపోయి సుఖసంతోషాలు లభిస్తాయని ప్రజల ప్రగాఢ నమ్మకం అంటూ అర్చకులు పేర్కొన్నారు. సూర్యభగవానుడు జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ అనంత గజగరుడ లక్ష్మినారాయణస్వామి, శ్రీ నగరేశ్వరస్వామి దేవాల యాల్లో శుక్రవారం స్వాముల వారిని అలంకరించి అభిషేకాలు, అర్చనలతో పూజలను చేపట్టి రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తగ్గుదేవాలయంలో శ్రీ అనంత గజగరుడ లక్ష్మినారాయణస్వామి శ్రీదేవి భూదే విని అలంకరించి భక్తుల గోవింద నామ స్మరణల మధ్య గ్రామోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ నగరేశ్వరస్వామి దేవాలయానికి రిటైర్డ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రౌతుల వరదప్ప తన బార్య అన్నమ్మ జ్ఞాపకార్థం అందించిన సూర్య భగవానుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలను చేపట్టి ప్రత్యేక వాహనంలో పురవీధుల్లో ఊరేగిం చారు. తమ ఇళ్ళ ముంగిటకే వచ్చిన స్వాముల వారికి భక్తాదులు స్వాగతం పలుకుతూ పూజలను చేపడుతూ తీర్థప్రసాదాలను స్వీకరించి స్వాముల వారి కృపకు పాత్రులయ్యారు. ఈసందర్భంగా రిటైర్డ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రౌతుల వరదప్ప కుమారులు రౌతుల నాగరాజు, రౌతుల నాగభాస్కర్ మాట్లాడుతూ సూర్య భగవా నుడు ఉదయం సమయంలో బ్రహ్మ స్వరూపంగా ప్రకృతిలో జీవాన్ని నింపి మహేశ్వరుడులా మద్యాహ్నం తన కిరణాల ద్వార దైవిక వికారాలను రూప ప్రాపి సాయంకాలం విష్ణు రూపంలో భాసిల్లే కిరణాలను మనోరంజకముగా ప్రసరింప చేస్తూ అనందిం పజేస్తా రని తెలియజేశారు. అర్చకులు మాట్లాడుతూ మాఘమాసం శుక్లప క్షంలో వచ్చే సప్తమి తిథిని రథసప్తమి అంటారని సూర్యుడు ఏకచక్ర రథము ఆరు ఆకులు ఏడు అశ్వాలతో కూడిన వాహనంపై ప్రయానిస్తాడని చక్రం అంటే ఒక సంవత్సరం, ఆరు ఆకులు అంటే ఆరు రుతువులు, ఏడు అశ్వాలు అంటే ఏడు కిరణాలని వివరించారు.

.సూర్యభగవానుడిని దర్శించుకుంటున్న విగ్రహదాత రిటైర్డ్ సిఐ రౌతుల వరదప్ప కుమారులు

దేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు

- శ్రీ కృష్ణదేవరాయ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం

పామిడి, ఫి బ్రవరి 16 ప్రభాతవార్త

భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తుల్లో ఒకరిగా విజయనగర సామ్రాజ్య అధినేత శ్రీ కృష్ణదేవరాయలును ప్రజలంతా దైవంతో సమానంగా కొలుస్తారని శ్రీ కృష్ణదేవరాయ ట్రస్టు చైర్మెన్ పసుపులేటి లక్ష్మినారాయణ పెర్కొన్నారు. శ్రీ కృష్ణదేవరాయలు 553వ జయంతిని పురస్కరించుకుని శ్రీ కృష్ణదేవరాయ ట్రస్టు చైర్మెన్ పసుపులేటి లక్షి ్మనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వాసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పసుపులేటి లక్ష్మినారాయణ మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవ రాయలు పాలనలో విజయనగర సామ్రాజ్ యం అత్యున్నత స్థితికి చేరుకున్నదని తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయలు స్వయంగా పండితుడు కావటం సాహిత్యంలో ఆయన ఆంధ్రబోజుడు, కన్నడ రాజ్య రమారమణగా కీర్తించబడ్డాడని సాహితీ సమ రాంగణ సార్వభౌముడు అనే బిరుదును ఇచ్చారని విజయనగర రాజులాగే వైష్ణవుడు, పరమత సహశీలుడు ఈయన అనేక వైష్ణావాలయాలు, శివాలయాలను నిర్మించిన మహోన్నతుడని కొనియాడారు. విజయనగర సామ్రాజ్యం నేపద్యంగా తెలుగులో అనేక సినిమాలు వచ్చాయని శ్రీ కృష్ణదేవరాలయలును సూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలను కొనసాగిస్తూనే బలిజ సోదరలను ఏకం చేయ టానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం బలిజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి అభ్యున్నతికి పాటు పడాలని కోరారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఎల్లప్ప మాట్లాడుతూ మానవునిగా జన్మించిన ప్రతి ఒక్కరూ సమాజంలో విలువలతో జీవించటం చాలా అవసరమని, సంపాదన శాశ్వతం కాదని జీవితాన్ని సంతోషంగా గడపటం ముఖ్యమని తెలియజేస్తూ శ్రీ కృష్ణదేవరాయ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం శుభపరిణామం అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయ ట్రస్టు సభ్య లు, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

.ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం చేస్తున్న దృశ్యం

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అధికారులు.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ,సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపిడిఓ వై.పుల్లయ్య,పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండలం అక్కంపల్లి సచివాలయంలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష 2 క్యాంపు నిర్వహిం చా రు. ఈ కార్యక్రమాని వై.పుల్లయ్య,కార్యదర్శి రామకృష్ణ పరివేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మో హన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేసి ఇప్పుకే ప్రభుత్వం ఎన్నో విప్ల వాత్మక చర్యలు చేపట్టీ జగనన్న ఆరోగ్య సురక్ష మొదటీ విడతలో అనేక మం దికి వైద్యసేవలు అందించి వారి అందరికి మందులు అందించడం జరిగిం దన్నారు.మళ్లీ ఇప్పుడు రెండొవ వి డతను ప్రారంభించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుం దని ఈ అవకశాని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాది. కార్లు, సచివాలయ కన్వీనర్లు, డాక్టర్లు, సచి వాలయ ఉద్యోగులు, ఆశా వ ర్కర్లు, ఏఎన్ఎంలు, వలంట ర్లీ, పంచాయితీ సిబ్బంది,కార్మికులు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపిడిఓ

అనంత నిరసనలో రైతు కూలీ సంఘం, ఏఐఎఫ్‌టియు

అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో

గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం రైతు కూలీ సంఘం, ఎఐఎఫ్‌టియు (న్యూ)ఆధ్వర్యంలో అనంత పురం నగరంలో నిరసనలు నిర్వహించారు. ఎఐఎఫ్‌టియు (న్యూ), రైతు కూలీ సంఘం నాయకులు, కార్యకర్తలు ఎన్‌జిఓ హోం నుంచి బయల్దేరి దేశ వ్యాప్తంగా సాగుతున్న బంద్‌కి సహకరించమని కోరుతూ సప్తగిరి సర్కిల్ వరకు ఎర్రజెండాలు పట్టుకుని నిరనసన ప్రదర్శన నిర్వహించారు. కేంద్రంలో పరిపాలిస్తున్న బీజే పి రైతాంగానికి చేసుప్తన్న ద్రోహాన్ని ఎండగడుతూ, రైతులపై డ్రోన్లు ఉప యోగించి పొగ బాంబులు వేసిన తీరుని నిరసిస్తూ నినాదాలిచ్చారు. రైతాం గానికి మద్దతుగా కరపత్రాలు పంచుతూ వివిధ సర్కిళ్లలో ప్రచారం చేశారు. పామిడి, రాయదుర్గం, కణేకల్ ప్రాంతాల్లో కూడా బంద్ కార్యక్రమ ంలో సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రజకనగర్, ఎంఎస్ నగర్ మహిళా కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఆర్‌సి ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి దస్తగిరి, ఎఐఎఫ్‌టియు నాయకులు సుధాకర్, నాగభూషణం, రాజా, స్త్రీవి ముక్తి సంఘటన కార్యదర్శి, మల్లీశ్వరి, శ్రీలక్ష్మి, వెంకటలక్ష్మి, రాధమ్మ తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గ్రామంలో వేసవికాలంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు ...చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివశంకర్.

అనంతపురం రూరల్,

ఫిబ్రవరి 16ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీలోని ప్రజలు ఎవరు వేసవి కాలంలో విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని సర్పంచ్ శివశంకర్ తెలిపారు. శుక్రవారం చిన్నంపల్లి పంచాయితీలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చూటు కంపచెట్లు పెరిగి విద్యుత్ సరపరాకు గత రెండు రోజులుగా అంతరాయం ఏర్పాడి ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో విద్యుత్ అధికారుల సహకారంతో అక్కడ పెరిగిన కంపచెట్లను తొలగించి గ్రామంలో విద్యుత్ సమస్య ఎక్కడా లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

కంపచెట్లను తొలగిస్తున్న సర్పంచ్ శివశంకర్.

జనసేన ఆధ్వర్యంలో మూడవ రోజు కొనసాగిన మంచినీటి సరఫరా

అనంతపురం ఓల్డ్‌టౌన్,

ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

గత 20 రోజులుగా తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న అనంతపురం నగరంలో మూడవ రోజు శుక్రవారం జనసేన ఆధ్వర్యంలో తాగునీటి సరఫ ్రా జరిగింది. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకర్లతో అశోక్‌నగర్, బిందెలకాలనీలో నీటి సరఫరా నిరాట కంగా సాగింది. ప్రజలు పెద్దఎత్తున ట్యాంకర్ల వద్దకు గుడికూడి తమ నీటి అవసరాలను తీర్చుకున్నారు. మంచినీరు అవసరమైన వారు జనసేన కార్యాలయానికి ఫోన్ చేసి సంప్రదించాలని నాయకులు సూచించారు. ఈ కార య్రక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ముప్పూరు కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్‌బాష, నగర కార్యదర్శులు రాజేష్‌కన్నా, కుమ్మర మురళి, అంజి, ఆకుల అశోక్, నాయకులు ఎస్ఎం నజీర్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీటిని అందిస్తున్న దృశ్యం

ఎస్టీ రెసిడెన్షియల్ స్కూలులో తరగతి అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

జిల్లాలో గుత్తి మ ండలంలో గొల్లలదొడ్డిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరమునకు నూతన ప్రవేశము కోసం 5వ తరగతికి 80 సీట్లు ఖాళీగా ఉన్నాయని డిటి డబ్ల్యూఓ రామాంజినేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్లు కావాల్సిన బాలురు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఏప్రిల్ 10 తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఏప్రిల్ 21వ తేది ఉమ్మడి అనంత పురం జిల్లాకు సంబంధించి గొల్లలదొడ్డిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో రాత పరీక్ష నిర్వహించి, ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ ఫోను నెంబర్లు 954 255088, 9550655840, 8341603090లకు సంప్రదించాలని కోరారు. బ్యాక్‌లాగ్ తరగతుల ఖాళీలను గిరిజన బాలురులతో భర్తీ చేస్తామన్న విషయాన్ని గమనించాలన్నారు.

మహిళా బలిజ సంఘం ఆధ్వర్యంలో రాయలు వారి జయంతి వేడుకలు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మహిళ బలిజ సంఘం అధ్యక్షురాలు పాలగిరిజా కుమారి ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణదేవరాయ 554వ జయంతి వేడుకలు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసం దర్భంగా నడిమి వంక వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహంకు పూలమాలలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్స్ పంచుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు పాల గిరిజా కుమారి మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయలు పుట్టి 553 సంవత్సరాలు దాటినా మనం ఈ విధంగాపుట్టిన రోజు జరుపుకుంటున్నాం అంటే వారి పరిపాలన దక్షిత, వారి కవి, కళాపోషణ, వారికి తెలుగు పట్ల ఉన్న మక్కువ, వారి రచనలు, సాహిత్యాభివృద్ధి, ఆంధ్రభోజుడు, సార్వభౌముడు అనే బిరుదులు మొదలగునవి మాత్రమే కాక విజయనగర సామ్రా జ్యమును స్వర్ణయుగంగా పాలించిన చక్రవర్తి., రాయలు వారసులం అని చెప్పు కోవడానికి ఎంతో గర్విస్తున్నామన్నారు. అలాగే ప్రధాన కార్యదర్శి వెంకట మల్లెల సుజాత మాట్లాడుతూ.. అతి పిన్న వయస్సులో రాజు కావడం, రాయలు వారికి మహామంత్రి తిమ్మరుసు నమ్మకంగా ఉంటూ అండ దండలు అందించి సుపరిపాలనకు సహకరించాలని కర్ణాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రాయలును ఎంతో కీర్తిస్తారు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు భాగ్య లక్ష్మి, రాధ, సురేఖ, సుజాత, చంద్రకళ, రమాదేవి, విజయలక్ష్మి, చాముం దేశ్వరి, శ్యామల, శ్రీదేవి, సాయిలక్ష్మి, రాపారాధ, లక్ష్మి, లీలా, రేఖ, కృష్ణవే ణి, స్వాతి, మహేశ్వరి, పాల్గొని రాయలు వారికి ఘనంగా నివాళులు అర్పించారు.

శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఓటు ప్రాముఖ్యత తెలుసుకోవడంలో యువ పాత్ర కీలకం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

స్తానిక గుంతకల్ పట్టణంలో వివేకానంద ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ మీటింగ్ హాల్‌లో ఎ ్రహూ యువ కేంద్ర, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ అనంతపురం ఆధ్వర్యంలో శ్రీవివేకానంద ఇంజినీ రింగ్ కాలేజ్ సహకారంతో ఓటర్ ఎడ్యుకేషన్, స్వీప్ కార్యక్రమంపై అవగా హన సదస్సు నిర్వహించడం జరిగింది. యువతకు ఓటు ప్రాధాన్యతపై క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం అర్బన్ బ్యాంకు డైరెక్టర్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, కళాశాల కరస్పాండెంట్ ఓ ంకారప్ప, కాపు సంక్షేమ సేన గుంతకల్ నియోజ కవర్గ నాయకులు రాయల్ రంగ పాల్గొని మాటాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ స్వయంగా ప్రతిపత్తి గల సంస్థ భారతదేశంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కును కలిగి ఉండాలని, ప్రస్తుతం రాబోయే రోజుల్లో జరిగే ఓటింగ్‌లో అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఓటర్ ఎడ్యుకేషన్, స్వీప్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్ర రంజీ జట్టుకు మచ్చా దత్తారెడ్డి ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్ 16,ప్రభాతవార్త: అనంతపురం జిల్లాకు చెందిన యువ క్రికెటర్ దత్తారెడ్డి ఆంధ్ర రంజి జట్టుకు ఎంపికకయ్యారు.ఆంధ్ర రంజి జట్టుకు ఎంపికైనట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఆర్.గోపీనాథ్‌రెడ్డి అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కి తెలిపారు.రాయలసీమ నుండి అతి చిన్న వయస్సులోనే 19 సంవత్సరాల 4 నెలలకు ఆంధ్ర రంజి జట్టుకు ఎంపిక కావడం హర్షిం చదగ్గ విషయం.మచ్చా దత్తారెడ్డి ఆంధ్ర రంజి జట్టుకు ఎంపిక కావడం పట్ల ఆర్డిటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మ్యాం చో ఫెర్రర్,అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి మధు ఆచారి,ఇతర అసోసియేషన్ సభ్యులు,సీ నియర్ క్రికెటర్లు మచ్చా దత్తారెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మచ్చా దత్తారెడ్డి

సాయివిజ్ఞాన్‌లో రథసప్తమి మహోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

3వ రోడ్డులో ఉన్నసాయి విజ్ఞాన్ పాఠశాలలో రథసప్తమి జరుపుకున్నారు. ఇందులో పాఠశా ల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ జి.లావాణ్యరామ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం రథసప్తమి ప్రత్యేకతను ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యోగాసనాలు, సూర్యన మస్కారాలు కూడా వేశారు.

యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ధనుంజయ్యకు డాక్టరేట్‌ప్రధానం చేసిన ఎస్కేయూ

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా, ధర్మవరం మున్సిపాలిటీకి చెందిన అన్నం నారాయణ స్వామి, అన్నం ప్రమీళమ్మల ద్వితీయ కుమారుడు అన్నం ధనుంజయ శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో స్టాటిస్టిక్స్ విభాగంలో డాక్టరేట్ అందుకు న్నారు. ప్రొఫెసర్ కె.పుష్పాంజలి పర్యవేక్షణలో సమ్ కంటిన్యూస్ డిస్ట్రిబ్యూషన్స్ విత్ కాస్ప్ కుసం స్కీమ్స్ అనే అంశంపై పరిశోధ నలు చేశా రు. పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో వీరి వ్యాసాలు ప్రచురి తమవడంతో ఎ.ధనుంజయను ప్రొఫెసర్ కె.పుష్పాంజలి, ప్రొఫెసర్ పి.మహ్మద్ అక్తర్ అభినందించారు. ఈ రోజు తమ కుమారుడు డాక్టరేట్ అందుకున్నందుకు చాలా సంతోషపడుతూ వారి తల్లిదండ్రులు అన్నం నారాయణ స్వామి, అన్నం ప్రమీలమ్మ, స్నేహితులు తెలియజేశారు.

డాక్టరేట్ పొందిన అన్నం ధనుంజయ

అన్నం ధనుంజయ పొందిన డాక్టరేట్ పట్టా

తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన శ్రీకృష్ణదేవరాయలు ఖ్యాతి అజరామరం

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన శ్రీకృష్ణదేవరాయలు ఖ్యాతి అజరామరమని రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు మున్నానగర్ శంకరయ్య పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయలు 553వ జయంతిని పురస్కరించుకుని అనంతపురం నగరంలోని శ్రీనివాసనగర్‌లో వున్న బాలాజీ ప్రార్థనా మందిరంలో రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని అనంతపురం నగర పురవీధుల గుండా అంగరంగవైభవంగా ఊరేగించారు. శ్రీనివాసనగర్, క్లాక్‌టవర్ కూడలి, రైల్వే ఓబర్ బ్రిడ్జి మీదుగా సాగిన ర్యాలీ శ్రీకృష్ణదేవ ాయలు విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం అక్కడ నాయకులు శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు తెలుగుజాతి, తెలుగుభాషకు చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. ఆయన పాలనలో నిర్మించిన ఆలయాలు, చెరువులు ఆయన జనరంజక పాలనకు సాక్షాలుగా నిలిచాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం గౌరవాధ్యక్షులు బళ్లారి వెంకటరాముడు, అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, నగర డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, అడ్వకేట్ పద్మజ, నాయకులు టిసి వరుణ్, రమేష్, పత్తి చలపతి, గాజుల ఆదెన్న, భవాని రవికుమార్, నాగేంద్రప్రసాద్, కోనేటి సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బలిజ సంఘం నాయకులు

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పుట్లూరురోడ్డులో వున్న సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వధూవరులతో ఎమ్మెల్యే కేతిరెడ్డి

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయండి

- రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల,

ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఈ నెల 17వ తేది నుంచి ప్రారంభం కానున్న శ్రీశ్రీశ్రీ కొండ మీద వెంకట రమణ స్వామి బ్రహ్మోత్సవ రథోత్సవ కార్యక్ర మానికి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి స్వగృహానికి వెళ్లి వారు ఆహ్వాన పత్రికను రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డికి ఆలయ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ సాకే రమేష్‌బాబు, అర్చకులు చాగంటి లక్ష్మణాచార్యులు, వై.శ్రీనాథ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. భక్తులకు ఎటుంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్య లకు సూచించారు. అనంతరం ఆలయ సిబ్బంది, అర్చకులు ఆలూరు సాంబశి వారెడ్డిని వైఎస్ఆర్‌సిపి నాయకులు రమణారెడ్డిని శాలువాతో సత్కరించారు.

ఆలూరు సాంబశివారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆ

04ATP16_04ATP16.qxd 16-02-2024 PM 11:35 Page 1

చంద్రబాబును ముఖ్యమంత్రి చేద్దాం.. నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం

- మాజీ శాసనసభ్యులు వైకుంఠంప్రభాకర్‌చౌదంరి - మరువ కొమ్మ అవినీతిపై కరపత్రాలతో ప్రజలకు వివరణ - ప్రజల నుంచి అనూహ్య స్పందన

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నారా చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొని, నగరాన్ని అభివృద్ధి చేసుకు ందామని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 13వ డివిజన్ రామస్వామి గుడిలో పూజలు నిర్వహించి, పెద్ద ఎత్తున హాజరైన టిడిపి శ్రేణుల మధ్య టిడిపి -జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించా లని ప్రచారం ప్రారంభించారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. పలు సమస్యలను చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. గత 20 రోజులుగా నీళ్లు సరిగా రావడం లేదని, చెత్తను తొలగించడం లేదని, అధిక కరెంటు నీటి బిల్లులతో సతమతమవ ుతున్నా మని, మరువ వంక మురికి నీటి సమస్యను పరిష్కరించాలని, ఇంటి పట్టా ఇవ్వాలని, ఇల్లు నిర్మించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజ్యస పాలన సాగుతో ందని, ఎమ్మెల్యేలు రాజ్యాంగేతర శక్తులుగా పెత్తనం చెలాయిస్తున్నారని, ప్రతి పక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి, ప్రజల్లోకి వెళ్లకుండా, పోలీసులతో అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో 18 కోట్ల నిధులతో త్రివేణి నుంచి అశోక్ నగర్ వరకు 3.4 కిలోమీటర్లు ఇరువైపులా గోడ నిర్మాణం చేపట్టడం త్రివేణి నుంచి సూర్యనగర్ రోడ్డు బ్రిడ్జి వరకు కాలువపై కాంక్రీట్ నిర్మాణాలు చేపట్టే విధంగా టెండర్లు పిలిచి సుధాకర్ ఇన్‌స్ట్రా సంస్థకు పనులు కేటాయిస్తే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రా క్టర్లను బెదిరించి టెండర్లు రద్దు చేసి మరొక కాంట్రాక్టర్‌తో పని ప్రారంభించి కేవలం మూడు చోట్ల కల్వర్టులు అశోక్‌నగర్ బ్రిడ్జితో, నిర్మాణం చేయడం దారుణమని కష్టపడి అమృత్ పథకం ద్వారా నిధులు సాధిస్తే ప్రజల అవసరాలను విస్మరించి కాంట్రాక్టులతో కమిషన్లకు కక్కుర్తి పడి ప్రధాన లక్ష్యానికి తూట్లు పొడిచారని, ఈ అవకాశాన్ని ప్రజలకు వివరించడానికి ప్రజా క్షేత్రంలోకి వచ్చామన్నారు. వచ్చే రెండు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నగరంలోని ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

గత మా ప్రభుత్వంలోనే నగరాభివృద్ధి :

నగర అభివృద్ధి అంతా గత మా ప్రభుత్వంలోనే జరిగిందని, వైసీపీ నాలుగు సంవత్సరాలు 11 నెలల కాలం లో చేసింది ఏమీ లేదన్నారు. రూ.91 కోట్ల రూపాయలతో పైపులైన్ల నిర్మాణ ంతోపాటు 11 రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి రాబోయే రెండు దశాబ్దాల వరకు నగరానికి నీటి సమస్య లేకుండా చేశామన్నారు. 13వేల రేషన్‌కా ర్డులు, మూడు కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు అందించిన ఘనత గత మా ప్రభుత్వానికే అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్ రెడ్డి, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు సాలార్ బాసా, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, తలారి ఆదినారాయణ, గేవళ్ల మురళీ, డిస్కోబాబు, డిస్ నాగరాజు, సరిపోటీ రమణ, నటేష్ చౌదరి, నారాయణస్వామి యాదవ్, రాజారా వు, సుధాకర్ యాదవ్, మారుతి కుమార్‌గౌడ్, గుర్రం నాగభూషణ, బంగి నాగ, సుధాకర్ నాయుడు, మార్కెట్ మహేష్, ముక్తియార్, తెలుగు మహిళ లు స్వప్న, విజయ్ శ్రీరెడ్డి, సంఘ తేజశ్విని, కృష్ణవేణి, సరళ, జానకీ, సుజాత, వసుంధర, హసీనా, షరీనా, మేడ మణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు స్థలాలు కేటాయించిన ఎమ్మెల్యే

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పట్టణ శివారులోని ఎబి ఫంక్షన్‌హాల్ సమీపంలోని సర్వేనెంబర్ 398/2 లో పలు కులసంఘాల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాల కోసం శుక్రవారం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి స్థలాలు పంపిణీ చేశారు. మొత్తం 11 కులాలకు సంబంధించి ఒక్కొక్క కుల సంఘానికి 18 సెంట్ల చొప్పున పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం 18 కుల సంఘాలు స్థలాల కోసం దరఖాస్తు చేసుకోగా 11 కుల సంఘాల వారికి స్థలం మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల హామీలో భాగంగా వారికి స్థలాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మరో దఫా జగనన్నను ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి 50 నుండి 60 లక్షల రూపాయలను కమ్యూ నిటీ హాళ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయి స్తామని హామి ఇచ్చారు. భవిష్యత్తులో ఇక్కడ అన్ని రకాల మౌళిక వస తులు కల్పిస్తామన్నారు. గత పాలకులు కులసంఘాలకు ఎన్నో హామీలు ఇచ్చి మాట తప్పారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట తప్పడం తమ పార్టీ నైజం కాదన్నారు. ఇం కా ఎవరికైనా స్థలాలు అవసరమైతే మంజూరు చేస్తామన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ము న్సిపల్‌చైర్మన్ రామలింగప్ప, వైసిపి పట్టణాధ్యక్షులు సుంకప్ప, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవిఆర్

కుల సంఘాలకు స్థలాల పట్టా అందచేస్తున్న ఎమ్మెల్యే

రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతోందని సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏమిటని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సినిమా ద్వారా ప్రజలలో ప్రభు త్వంపై మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైకాపా కోర్టుకు వెళ్ళిం దన్నారు. 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తవ రూపంగా ఈ చిత్రం నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

జగన్మోహన్‌రెడ్డి అమరావతి రైతుల ఉసురుపోసు కున్నారని, వచ్చే ఎన్నికలలో అది తగలక మానదన్నారు. 5 కోట్ల ఆంధ్రుల కల అమరావతి రాజధాని అని దానిని ఛిద్రం చేసిన ఘనత ముఖ్యమంత్రిదన్నారు. ప్రాంతాల పేరుతో మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెట్టి రాజకీయ లబ్ధి కోసం మాటతప్పి మడమతి ప్పారన్నారు. ఈ ఐదేళ్ళ లో వైకాపా పాలనలో దోచుకోవడం తప్ప అభివృద్ధి శూన్య మన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీనా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

గ్రామాల్లో తాగునీటి సమస్యలను గుర్తించండి

ప్రజాభిప్రాయం మేరకు సొంత నిధులతో రిపేరీ చేద్దాం - గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకు న్నట్లు తెలియడంతో సొంత నిధులతో పరిష్కరించేందుకు మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ సిద్ధం అయ్యారు. అంతేత డవుగా జిల్లా కలెక్టర్‌ను కలసి తాగునీటి సమస్యను పరిష్కరి ంచేం దుకు అనుమతి కోరుతూ సోమవారం వినతి పత్రం ఇచ్చిన విష యం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం తన అనుచరు లతో సమావేశమై నియోజకవర్గంలోని గ్రామాల్లో నెలకున్న తాగునీటి సమస్యను గుర్తించాలని కోరారు. బోరుబావుల (చేతిపంపులు) మరమ్మత్తులు, విద్యుత్ మోటార్ల రిపేరీ, పైపులైన్ల మరమ్మత్తులు, విద్యుత్ సమస్య తదితర అంశాలను గుర్తించాలని ఆయన సూచించారు. ప్రజలకు తాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించాలని ఆయన కోరారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజల అభిప్రాయాలను తీసుకుని సొంతనిధులతో మరమ్మతులు చేసి తాగునీటి సరఫరాకు అన్ని చర్యలు తీసకుంటామని ఆ యన తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రామ పంచాయతీలలో నిధుల కొరత ఏర్పడడంతో గ్రామాల్లో సమస్యలు తాండ విస్తున్నట్లు ప్రజలకు తెలిసిన విషయమే. ప్రజా సమస్యలను పరిష్కరించడ ంలో ప్రభుత్వం విఫల మైన నేపద్యంలో తాను సొంత నిధులతో పరిష్క రిస్తానని, అందుకు అధికారుల అనుమతి కోరిన ఏకైక నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ కావడం గర్వకారణం. గుంతలమయమైన రోడ్లను ప్రభుత్వం తమ నిర్లక్ష్యం తెలపక పోవడంతో గుంతలను పూడ్చేందుకు సిద్ధమై తారు మెటీరియల్‌తో పాటు యంత్రాలతో ధర్మవరం వచ్చిన గోనుగుంట్లను పోలీసుల ద్వారా అడ్డగించి అరెస్టు చేసిన ఘటన కూడా విదితమే. గోను గుంట్ల ప్రజాహిత చర్యల వల్ల అధికారులు ముందుకు వచ్చి గుంతలను పూడ్చేపనిని చేపట్టిన విషయం గమనార్హం. దీంతో నియోజకవర్గంలో గోను గుంట్లకు క్రేజీ పెరిగిందని చెప్ప వచ్చు. ఇప్పుడు తాజాగా నియో జకవర్గంలో నెలకున్న తాగునీటి సమస్య పరిష్కా రానికి ముందుకురావడం విశేషం. గోనుగుంట్ల తీసుకున్న ఈ నిర్ణయంతో నియోజ కవర్గంలో తాగునీటి సమస్య కూడా పరిష్కారమైనట్లేనని భావిద్దాం.

మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

పాల్గొన్న నాయకులు

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్‌పి

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:

ఈ నెల 18వ తేదిన అనంతపురం జిల్లా రాప్తాడు పర్యటన నిమిత్తం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పర్యటనను పురస్క రించుకొని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో పాటు శ్రీసత్యసాయి విమానాశ్రయంలో పర్యటించిన కలెక్టర్, ఎస్‌పిలు ఎఎస్ఎల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, ఏయిర్‌పోర్టులో పటిష్ట భద్రత ఉండాలని, ఆంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని, ఏయిరోపోర్టు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, బారికెడ్లను పటిష్టండా ఉంచాలని, విమానాశ్రయం నందు విఐపి లాంఛ్ సురంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి 18వ తేది గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో మద్యాహ్నం 02:00 గంటలకు బయలుదేరి, 02:45 గంటలకు శ్రీసత్య సాయి విమానాశ్రయంకు చేరుకుంటారని, అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే కార్యక్రమానికి ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి వెళతారన్నారు. తిరిగి సాయంత్రం 05:35 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయంకు చేరుకొని 05:45 గంటలకు గన్నవరం విమానాశ్రయంకు ఇక్కడి నుండి బయలుదేరి వెళతారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ వై.నాగేశ్వర్‌రెడ్డి, పుట్టపర్తిమున్సిపల్ కమీషనర్ ఎం.అంజయ్య, ఫైర్ ఆఫీసర్ హేమనాథ్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.సహదేవ, ఆర్‌అండ్‌బి అధికారి సంజీవ, జిల్లా వైద్యశాఖ అధికారి ఎస్. వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఓ తిపేంద్ర నాయక్, విద్యుత్ శాఖ అధికారి మోసెస్, డిఎస్‌పి వాసుదేవన్, ఏయిర్‌పోర్టు అధికారులు సాయినాథ్, లక్ష్మినారాయణ, ఇంటెలిజెన్స్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

విమానాశ్రయం నందు పరిశలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి ఇతర అధికారులు

అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

రాజనీతికే రారాజు శ్రీకృష్ణదేవరాయలు

- వైభవంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు - హాజరైన శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి - కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ

చిలమత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రాజనీతికే రారాజుగా, ప్రజల మాన ప్రాణాల్లో అంగ రక్షకుడిగా ఓటమెరుగని రాజు గా పరిపాలనదక్షునిగా విజయనగర సామ్రాజ్యాన్ని వైభవంగా పాటించి గొప్ప చక్రవర్తిగా శ్రీకృష్ణదేవరాయలు పేరు గడించా ంని కాకినాడ శ్రీపీఠం పీఠాధి పతి శ్రీప రిపూర్ణానందస్వామితో పాటు పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలను బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీపరిపూర్ణానందస్వామికి మహిళలు మెయిన్ రోడ్డు గుండా కలశాలతో స్వాగతం పలుకుతూ శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా శ్రీపరిపూర్ణానందస్వామి మాట్లా డుతూ శ్రీకృష్ణదేవరాయలు కాలంలో పాలించిన విధానం, పన్నుల వసూళ్లు, చెరువులు, దేవాలయాల నిర్మాణాలు, తదితర విషయాలను తెలియచేశారు. అనంతరం బలిజ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. శతాబ్దాల అనంతరం అయోధ్యలో ప్రతిష్టించిన శ్రీరాముని చూసేందుకు ప్రతి హిందువు హృదయం తహతహ లాడుతోందన్నారు. జరగబోవు ఎన్నికల్లో ధర్మానికే ఓటేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బెంగుళూరులోని బాల్డ్ విద్యాసం స్థల అధినేత వేణుగోపాల్, గోరంట్ల, చిలమత్తూరు మండలాల సంఘం నేతలు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న స్వామీజీ

మాట్లాడుతున్న శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామీజీ

కలశాలు మోస్తున్న మహిళలు

నీతులు చెబుతారు...నిబంధనలు పాటించరు..!

: అక్రమంగా అణచివేస్తున్నారని ఆరోపణలు..! - అక్రమాలకు ఆనవాళ్లు అనేకం..!

యాడికి (తాడిపత్రి), ఫిబ్రవరి16, ప్రభాతవార్తః పారిశ్రామిక అభివృద్ధి ప్రతిచోట అవసరమే. కానీ ఆ పరిశ్రమలను అడ్డుపెట్టుకొని అక్రమ సంపాదనకు తెరతీసి, తమను ఎవరూ అడ్డుకోకూడదని కొందరు పరిశ్రమల నిర్వహకులు నానా యాగీ చేస్తున్నారు. యాడికి మండలం రాయలచెరువులో ఉపాధి, ప్రభుత్వాదాయం పెంచుతున్నామని చెబుతూ కొందరు పరిశ్రమల యజమానులు నిబంధనలకు తుంగలో తొక్కుతున్నారు. వీటిపై సంబంధిత ఉన్నతాధికారులు నిబంధనల కొరడా విధిలిస్తే దీనికి కొందరు రాజకీయ రంగు పులిమి తమ గొయ్యి తామే తవ్వుకున్నారు. గుంతకల్లు రైల్వే డీఆర్ఎం అలోక్ తివారి చేసిన ఫిర్యాదు మేరకు రైల్వే పట్టాలకు సమీపంలో కాలుష్యాన్ని వెదజల్లుతున్న 12 క్రషర్ ఫ్యాక్టరీలపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఏప్రిల్ 2022న కొరడా ఝుళిపించి మూసివేతకు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే ప్రమేయం లేకపోయినప్పటికీ కొందరు యజమానులు అప్పటి నుంచి ప్రభుత్వంపైనా, స్థానిక ఎమ్మెల్యే పైనా బురదజల్లే కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నారు.

ఉపాధి, ఆదాయం సాకుగా చూపి..! ఈ పరిశ్రమల్లో అగ్రభాగం స్థానికులు కాని ఇతర రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారు. అయినప్పటికీ స్థానికులు ఉపాధి కోల్పోతున్నారని, తాము కూడా ప్రభుత్వానికి ఆదాయం చెల్లిస్తున్నామని నమ్మబలికి ఎమ్మెల్యే సహకారం కోరారు. ఈ ఫ్యాక్టరీ యజమానుల్లో తెదేపా మద్దతుదారులు అధికశాతం ఉన్నప్పటికీ రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి వీరిని వెంట పెట్టుకొని ఏపీపీసీబీ అధికారుల వద్దకు స్వయంగా వెళ్లారు. ఇదే సందర్భంలో ఆయనకు రాజకీయ రంగు పులు ముతూ కొందరు ఫ్యాక్టరీ యజ మానులు తమ అనుకూల పత్రికలో నిరా ధార కథనం రాయించారు. ఫ్యాక్టరీ యజమా నుల్లో చాలా మంది తెదేపా సానుభూతిపరులని, వారు తనకు మద్దతుగా నిలవరని తెలిసినా, ఈ ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికులు స్థానికంగా ఓటుహక్కు లేని ఇతర రాష్ట్రాల వారని తెలిసినా వారికి అండగా నిలవాలని ప్రయత్నించిన ఎమ్మె ల్యేపై పరోక్ష విమర్శలకు దిగడంతో దాదాపు రెండేళ్లుగా 12 పరిశ్రమలు మూతపడ్డాయి. ఏపీపీసీబీ అధికారుల చుట్టూ తిరిగి, నిబంధనలు పాటిస్తామంటూ ప్రాధేయపడటంతో 2023 జులైలో సంయుక్త తనిఖీ లు నిర్వహించింది. 20 23 అక్టోబరులో టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రత్యే క సమావేశం నిర్వఎ ించి, 2023 నవంబరులో కొన్ని నిబంధనల మేరకు 2 నెలల పాటు విద్యుత్తు సరఫరాను తాత్కాలికంగా పునరుద్ధరిస్తూ ఏపీపీసీబీ ఉత్తర్వులు జారీ చేసింది.

సందట్లో సడేమియా..! అవసరమైన కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టడానికి మాత్రమే ఈ రెండు నెలల విద్యుత్తు సరఫరాను వినియోగించుకోవాలని, ఆ తర్వాత ఫ్యాక్టరీల నిర్వహణను పునరుద్ధరించుకోవడానికి ఏపీ పీసీబీని సంప్రదిం చాలని ఆ నిబంధనల్లో పేర్కొ న్నారు. ఈ విద్యుత్తు సం ఫరాను ఖనిజ ఉత్పత్తి తయారీకి దుర్వి నియోగపరచకూడదనే హెచ్చరి కను కూడా ఈ ఆదేశాల్లో పొందుపం చారు. అయితే సందట్లో సడేమియా అంటూ కొందరు యజమానులు ఏపీపీసీబీ నిబంధనలను తుంగలో తొక్కి అర్ధరాత్రి, అపరాత్రి సమయాల్లో ఖనిజ తయారీకి విద్యుత్తు సరఫరాను వినియోగిస్తుం డటం గమనార్హం. ఈ విషయంపై మరి కొందరు ఫ్యాక్టరీ యజమానులు ఏపీపీసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం విశేషం. విద్యుత్తు అధి కారులు కూడా తమకు విద్యుత్తు బిల్లు వసూలైతే చాలనే ఆలోచనతో సంబ ంధిత అధికారులకు నివేదించకపోవడంపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలు పాటించ ంమంటే నీతులు చెబుతారు...ఏపీపీసీబీ నిబంధ ంనలు అతిక్రమించి రూ. 60 వేలు నుంచి రూ. 1 లక్ష వరకు విద్యుత్తు బిల్లులు వచ్చేలా ఖనిజ ఉత్తత్తిని తయారు చేయడంపై మాత్రం నోరు మెద ంపరని ఫ్యాక్టరీ యజమానుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏపీపీసీబీ ఉన్నతాధికారులు నిబంధనలు అతిక్రమించిన వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఏపీపీసీబీ జారీ చేసిన తా త్కాలిక విద్యుత్తు పునరుద్ధరణ ఉత్తర్వులు



నిబంధనలు అతిక్రమించకూడదని ఏపీపీసీబీ చేసిన హెచ్చరికలు

విద్యుత్తు సరఫరాను దుర్వినియోగం చేసి ఓ కంపెనీ ఉత్పత్తి జరిపినట్లు నిరూపించే రూ. 60 వేల విద్యుత్తు బిల్లు



ఉత్పత్తి జరిపినట్లు నిరూపించే రూ. ఒక లక్ష మరో కంపెనీ బిల్లు

టిడిపిలోకి 1129కుటుంబాలు చేరిక...

రాష్ట్ర చరిత్రలో దళితులు ఇంత పెద్ద ఎత్తున టిడిపిలో చేరడం ఒక రికార్డు - ఇది శ్యాంపుల్ మాత్రమే... 5రివేల మెజార్టీతో గెలుస్తా.... కాలవ

రాయదుర్గం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణంలో షాదిమహాల్ నందు జరిగిన దళిత గర్జన సభలో నియోజకవర్గం వ్యాప్తంగా 1129 దళిత కుటుబాలు టిడి పిలో చేరాయి. శుక్రవారం పట్టణంలోని షాదిమహాల్ నందు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు, జనసేన స్థానిక అధ్యక్షుడు మం జునాథగౌడ్‌ల ఆధ్వ ర్యంలో టిడిపిలో చేరారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహం నుండి వినాయకసర్కిల్ మీదుగా షాదిమహాల్ వరకు దళితులు భారీ ర్యాలీ నిర్వహించారు.దీంతో రాయదుర్గం పట్టణమం తా పసుపు మయంగా మారింది. అనంతరం జరిగిన సమావేశంలో దళిత కుటు ంబాలకు టిడిపి కండువా కప్పి సాదారంగా హ్వానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు విసిగెత్తిపోయారన్నారు. ఎప్పుడెప్పుడా జగన్‌ను ఇంటికి పంపిద్దామని దళిత కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఆత్రుతతో ఎదురు చూస్తున్నారన్నారు. జగన్ మోహ న్‌రెడ్డి ఎన్నికల ముందు ఓట్ల కోసం దళితులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చ కపోగా గతంలో చంద్రబాబు హయాంలో దళిత సంక్షేమ కార్యక్రమా లన్నింటిని రద్దు చేశారని మండిపడ్డారు. అందుకే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యా ప్తంగా దళితులు టిడిపి వైపు చూస్తున్నారని ఎంఎస్ రాజు పేర్కొన్నారు. ఈ రోజు రాయదుర్గంలో ఇంత మంది దళితులు చేరడం ఒక శ్యాంపుల్ మాత్రమేనని మును ముందు అనేక మంది దళిత కుటుంబాలు చేరనున్నాయని అన్నారు. తెలుగుదేశం ప్రవేశపెట్టి సూపర్‌సిక్స్ హామీల పథకంపై అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులు అవుతు న్నట్లు, దీంతోనే చంద్రబాబుని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలనే పట్టుద లతో ప్రజలు తెలుగుదేశం వైపుకు మలుతున్నారని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో 50వేల మెజార్టితో గెలుస్తానని కాలవ శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చిన్నికృష్ణ, ఆనంద్, మల్లికార్జున, పెద్ద ఎత్తున దళితులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు.

పార్టీలో చేరుతున్న వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ

నిరంతర విద్యుత్ కోసం నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలో నిరంతరం విద్యుత్‌ను 24 గంటలు అందచేస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. కేతిరెడ్డి కాలనీలో శుక్రవారం 3.50 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమిపూజ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతి రెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సబ్‌స్టేషన్ నిర్మాణం వల్ల పట్టణంలో లో ఓల్టేజి సమస్య తీరుతుందని, 24 గంటల పాటు విద్యుత్ తప్పక అందిస్తామన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకుని విద్యుత్ కోత లేకుండా నిరంతర విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామ న్నారు. ప్రజలు కూడా విద్యుత్‌ను పొదుపుగా వాడుకున్నప్పుడే అంద రికి విద్యుత్ లభిస్తుందన్నారు. విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి విద్యు త్‌శాఖ అభివృద్ధికి తోడ్ప డాలన్నారు. మరో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మా ణం పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు గజ్జల శివ, బ్రహ్మయ్య ఆచారి, వెంకటరాముడు, మాసపల్లి సాయి కుమార్, పెనుజురు నాగరాజు, గోరకాటి పురుషోత్తంరెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, ఉడు ముల రామచంద్ర, ఎస్‌పి బాష, విద్యుత్ డిఇ, విద్యుత్ ఎడిఇ మహేష్, నాగేంద్ర, ఎఇఒలు నాగభూషణం, కొండయ్య, జానకిరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసిపిలోకి చేరిన చేనేతలు : పట్టణ వైసిపి నాయకుడు గడ్డం రంగా ఆధ్వర్యంలో స్థానిక తిక్కస్వామి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 7వవార్డు నుండి 300 మంది చేనేత కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పార్టీ కండువా వేసి వారిని ఘనంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేనేత కార్మికుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగి